# ఓల్డ్ కంప్లెయింట్స్

5

రకరకాల రోగాలు కుదరక, బంధులు కుదుర్చుకోవాలని వచ్చారు స్పెషలిస్టు యింటికి. రోగనిదానం కనిపెట్టటంలో ఘటికుడనివన్నెకెక్కాడు స్పెషలిస్టు స్పెషలిస్టు పేరు ఆదిశేషు. పెద్దాస్పత్రి, విశ్వకళా పరిషత్తు, మెడికల్ కాలేజి, ఛత్రపతి శివాజీలాగా యేకచ్ఛత్రాధిపత్యంగా యేలుతున్నాడని పేర్గాంచాడాదిశేషు ఆపేరెట్లాగాంచాడో తర్వాత తెలుసుకుందాము. మనిషి సుప్వర్ద్రూపి, మాటకారీనూ.

ముందు భాగ్గెమంతురాలూ అత్తగారి హోదాతో, ఆదిశేషు తల్లి, కమలాంబప్పగారి కంప్లెయింట్ యేమనగా. ఆమెగారు పుణ్యం సంపాయించుకోవాలని తన ఐవేజు తనే వాడుకోవాలని వుత్తరభారతమంతా యాత్రలు చేసివచ్చి. యింట్లో మంచ మెక్కింది, ముక్కుతూ మూలుగుతూ. కాశీసమారాధన చేసింది, గంగాజలం బాటోసన పోసి. నల్లదారాలు అంగోస్త్రాలూ పంచి, నల్లభై మంది బ్రాహ్మణులను తృప్తిపరిచి, పడకవేసి దిగలేక పోయింది.

చౌకగా వచ్చే వాటువైద్యుడిని తెచ్చారు. జగ్గుబాబు ఋషిగ్గా సోది విన్నాడు, నాడీమంద అంచూశాడు.

కాలు కుళ్ళుతున్నది, మోకాలివరకూ తెక్కొట్టాలి. ఈ వూళ్ళోనే కొత్తగా ఒక శస్త్రవైద్యుడు ప్రాక్టిస్ పెట్టాడు. మత్తిచ్చి కాలు కోసి తీసేసి చికిత్స చేస్తున్నాడు. బాధ తెలియదు. రెండోది కడుపుల్లో గుల్మం పెరుగుతున్నది. దాన్నలా పెరగనిస్తే గుల్మం పెద్దదై తుకాచాద్యుడి పొట్టపగిలినట్టు పగిలి చచ్చి

పోతావు గుల్పాన్నీ తీసేయాలత్తా. మూడోది శీత పైత్యజ్వరం నారింజపండు తొక్కలు మూడైదు నీళ్ళలో వేసి, పుడకపెడుతూ పోతదు నీళ్ల యేవరకూ కావాలి. అదివడగట్టి, చల్లారనిచ్చి, కలకండా నారింజ రసం కలిపి పుచ్చుగిన్నెడు పొద్దున రోజుకు మూడుసార్లు తాగాలి అలాపైనరోజులు తాగాలి. ఇంక శీతపైత్య జ్వరం మళ్లాతిరగబెట్టదు అధికాశీల్ దోమలుకుడితె వచ్చే శీత పైత్యం అదిక్కడి శీతపైత్యం కాదు. ఔషధంనే తయారుచేసిన దున్నది దానిపేరు మలేరియా మిక్చరు సింకోనావేళ్లు ఆకులు గూడా పుడకబెట్టి వడగట్టి కలిపాను ఔషధం మూడురూపాయలు వెల వస్తుంది నాలుగు సీసాలు కొనుక్కో అత్తా. అది తంచీ అందుకొని వెళ్ళిపోయాడు ఫీజులేదు బిగ్గిలేదు.

అత్తగారి గుండె గుభేలు మన్నది పచారీలో పడుకుని రైలులో వుంచమని తోడు తీసుకుని ఆదిశేషు వద్దకువచ్చేసింది

రెండో అత్తగారు ఆదిశేషు కాన్పు నాగవల్లి తల్లి నాగేంద్రమ్మ తలుటకీశకీ ఆడిస్తూ అవటపా కళ్లార్పుతూ చేతులూ కదుల్తాయి, అభినయించకుండా మాటతే అడలేదామె, తన రోగవర్ణన చేసింది.

పుత్కళ్లాడి నీళ్లు అని మూడుసార్లన్నాది కడికాలు పడిపోతున్నది జల్జల్మని కాలంతా అదురుతూ వుంటుంది యెవరూ వినిపించు కోరూ యేమీ తినకపోయినా త్రేప్పుని త్రేనుపులు అని త్రేన్చింది,

కమలాంబప్ప పిన్నమ్మ కోకనాద్రమ్మ తన మనమడివని చూపింది వీధూ పాసేకావటం లేదుగా శేషూ, దేశి దేశి

తిగ్రిదాకావస్తే బియ్యేలు. అదేమిటో నాకు తెలియదు తప్పుతూనే వున్నాను అదేంరోగమో నువేకనిపెట్టాలి అన్నది తర్వాత మన మరాలు వన్నెండేళ్ల అమ్మాయిని చూపింది దీనికి దగ్గుజ్వరం అడపాదడపా భేదులూనూ మనవాళ్లో యింగ్లీషు శాస్త్రులకి చూపితే, అదిక్షయ పెద్దాస్పత్రిలో చేర్పించండి. ఇక్కడకుదరదు మందులు లేవన్నారు దీనికి పెళ్లికొచ్చింది సంబంధమూ కుదిరింది వ్యాధంవల్ల ఆదికి కదిపి వెళ్ళలేకపోనేసింది క్షయ నయం కావాలి పెళ్ళి చేయాలి, రెండోదేమేం చేస్తాం మొదటిది నువ్వు కుదర్చాలి అని కళ్లు వత్తుకున్నది కోడలాగ్రమ్మ.

నాలుగో బంధువు తమలాంటప్పు కోడిజోడులు అల్లుడు తపాసిల్దారు. బాగా పొలాలున్నాయి తననాలుగో కొడుకును తెచ్చాడు. చూపాడు శేషుకి.

వీడువైద్యం చదువుతానని మంకుపట్టు పట్టాడు ఎొక్కడో కాలేజీవున్న దంటాడు. కాపిటేషన్‌ఫీజు కడితే, వైద్యం చదివిస్తారుట అది ప్రైవేట్ సంస్థట. ఎంత సేపు నచ్చచెప్పినా వినిపించుకోడు. ఫీజు లక్షమో అదీ తిన్నగా తెలియదు చిక్కిపోన్నాడు పెళ్లికెదిగాడా సన్యాసిస్తావంటాడు. అని వృత్తియంతో మొహం అద్దుకున్నాడు తపాసీలుదారు అది ఆయన రోగం.

అలాయింకా పలుగురి కంప్లెయింట్లు వింటూ తలూపాడు ఆదిశేషు.

చూస్తా చూస్తా అన్నీ చూస్తా, ఊనిటీలోవున్న దెందుకూ? అని దీక్షంతిని అభయహస్తం చూపి ఆఫీసుకెళ్లాడు పొద్దు లాగా సన్నగా పొడూగావుండి వూగిసలాడుతూ వెళ్తాడు.

కష్టంటలు పండించటం చాతకానప్పుడు పైరలీలవన్నా పట్టించుకోవాలని, ఆదిశేషు సలహాదారూ స్నేహితుడూ అయిన అద్రిశేషు చెవిలో వూదుతూ వుంటాడు ఇద్దరూ నవ్వుకుంటారు.

## 2

నెలరోజులకి అత్తగారు కమలాంబప్ప రోగాలుకుదిరాయి, శీతపైత్యజ్వరం రావటంలేదు కడుపులోదిగులు బెంగాదు కురుపు. అదీనయమైంది లెడినాక్ అనేపొడి పాలల్లోకలిపి తాగించాడు ఆదిశేషు అదిటానిక్ తీవ్నదరిగేందుకు టాకాడైయోస్టన్ అనే బిళ్ళలు కాళ్ళుబలహీనమై అరిగిపోయాయిట కాల్షియంటాబ్లెట్సు బిడాలెప్లెక్స్ సూడి మందులు ఇప్పించాడు ఇప్పుడామె వడవ గడిగి తానే వంటకు తినిని నవ్వుతున్నది. స్నానం, జపం, కూడా కానిస్తున్నది. బట్ట ఆరేసుకుంటున్నది.

ఓ కోడలు సౌగవల్లితో అన్నది: నువ్వెక్కడికి రావచ్చ మోడట్లో తెలియక. గిరిజను అనుకుని అలావిన్నాను. రావద్దన్నాను గానీ, మీకోసమే నువ్వు. మహాడుతరాలకిందం విడిపోయా మట సంబంధ బాంధవ్యాలాగిపోయి, నువ్వెవరోతెలియలేదు. మావాడుశేషు నాకు వివరించలేదు. అపేక్షగా అన్నీచేశావు. సంతోషించాను. సామనవడికి పెళ్ళినిశ్చయించాము. వాళ్ళ తాతగారుండగానే చేసేయాలి. మనమడిపెళ్ళి చూసిపోతానంటున్నాడు మనసులోయున్నట్లు పెళ్ళివస్తనీళ్ళు నీచేతేచేయిస్తాము. అక్కడనమ్మకంగాచేసేవాళ్ళెలేరు. అక్కడితో అవెలిపోతుంది. వస్తూపోతూవుండచ్చు మనం మనం ఒకటౌతాము, గతం వాసై అనుకోవాలి, అని విశాలంగా నవ్వింది అదీ ఆమె పాత రోగం కివచ్చింది.

ఐసీ అలాగే అనినానవల్లి, సొసైటీ స్టోర్లో వస్తువు చిత్తా రాయాలని చెప్పి వెళ్ళిపోయింది.

రెండో ఆమె నాగేంద్రమ్మ. వళ్లునాలుపీకించాడు శేషు కాలికిబాండేజ్ బిగిస్తే బోదకాలుకి నెప్పిరాదని బాండేజ్ గుడ్డ కొనుక్కొచ్చాడు. బాండేజ్ చేయుటం చూపాడు.

మేకరక్తంతో చేసిన మందున్నదిట ఫిజిషన్‌చెప్పాడు కొనుక్కుంటారా. కాలువాపుతగ్గుతుందిట, క్రేనుపులా తగ్గుతాయుట. ఆనినల్లని టాబ్లెట్ సీసాచూపాడు.

ఛీ:ఛీ! అదేంమందు, అంటూనే మందుసీసాలాక్కున్నది రైలుఛార్జీలు నామొహాన పారేస్తే. యిప్పుడేపోతాచాలా మంది పోగుబడ్డారేమీ కొంపలో, నేవచ్చినప్పుడేరావాలా అనికళ్లు టపటపా ఆర్పింది అన్నసత్రం నడుపుతున్నారల్లేవున్నది అని గొణిగింది మీకొంపలో వుండలేను పోతా అని డబ్బువడెసిలాగి వెళ్ళిపోయింది అది ఆమెపాతరోగం ఒంట్లోజీతించి వున్నది.

శోభనాద్రమ్మ మనుమడు పాసుకావటానికి, ఆవిడమెడలోనికాసుందండలో కొన్నికాసులూ నానుకోళ్లూ తీసియివ్వాల్సివచ్చినా, శోభనాద్రమ్మ వెనుకాడక, పట్టుతాడుముడివిప్పి దూసియిచ్చేసింది మనుమడు పాసైనాడు మనమరాలికి క్షయ కాదని పెద్దడాక్టర్ సర్టిఫైచేశాడు కడుపులోపాము లేర్పడి అలా దగ్గు జ్వరం భేదులూ తెచ్చిపెట్టాయిట మందువాడారు. దగ్గు జర్వం రావటం లేదు మరికొన్ని నెలలు. గుడ్లులేవని తేలేదాకా. నెలకోసారి మందు వాడమని ఒకమాత్రచాలని మందు పేరు వ్రాసి యిచ్చారు.

ఇంకపెళ్లిచేసేయచ్చు అని నవ్వి అధిసుకెళ్లాడు శేషు

శోభనాద్రమ్మ సంతోషించి నాగవల్లి తలమీదా వీపుమీదా రాస్తూ అన్నది, నువ్వునన్నుచూడటానికి రావచ్చమ్మా నా కలాంటి భేద భావంలేదు ఆదుకునేవాళ్లే బంధువులు గిరిజను లన్నా మరోజనులన్నా అవన్నీపైకే నాపేరుచెప్పినీకు నచ్చిన చీరారవికా కొనుక్కో వచ్చిశాన్నాళ్లయినా, వచ్చిన పనులు నెరవేరినై ఇవాళ బయలు దేరుతాము, అంటూ కొంగుముడి విప్పి వందరూపాయలనోట్లు రెండు యిచ్చింది నాగవల్లికి, గౌరవంగా చూశావు సంతోషించాను మనిషివిలువ మొదటే గ్రహిస్తైబావుండెది అన్నది ఆరాత్రి రైలందుకుని మనుమడు మనమరాలితో పెళ్ళిపోయింది

ఈమెది అంటువ్యాధిగాదు, తీవ్రవాదికాదు, అనుకున్నాది నాగవల్లి,

## 3

అయిదెకరాల పొలమమ్మించి, కాపిటేషన్ ఫీజుకట్టించి, వెయిటింగ్ లిస్టులో తాసీల్దారు కొడుకుపేరుంచి, తహసీల్దారు చింతదీర్చాడు ఆదిశేషు మెడిసిన్ చదవబోయే అబ్బాయి పేరు నాగార్జున అప్రైవేట్ సంస్థలో మెడిసిన్ పూర్తయేలోపల నాగార్జున మకురుతనం వదిలిపోతుందని తండ్రికి భరోసా యిచ్చాడు శేషు తండ్రికొడుకులవ్యాధులకి ఒక్కసారే మందు అందింది అని నవ్వాడు శేషు.

నాగార్జున సంతోషంతో పొంగుతుండగా పాతరోగం బైటికొచ్చింది. మీనాన్నను వంచగలిగారు థాంక్స్ నేను

డాక్టరై వచ్చి. కట్నం అడక్కుండా మీ అమ్మాయిని పెళ్లాడు తాను అప్పటికి మీఅమ్మాయికి మాస్టర్ డిగ్రీవచ్చేస్తుంది, మనిద్దరం మానాన్నకు మళ్ళా టోకరావేద్దాం. అని నవ్వాడు,

అప్పటికది యెవర్నీ హుక్ చేయకుండావుంటే అలాగే. అనితానూ నవ్వాడాదిశేషు.

మిగిలివున్న నలుగురు శాల్తీలవ్యాధులూ కామన్‌కోల్డ్ వంటివి నయమౌతాయిగాని వొపట్టానవదలవు.

జబ్బు అని పేరు పెట్టి కొంపలోజేరి సుష్టుగాతింటూ, యేదోపనిమీదవచ్చినట్టు చూపుతూ, చక్కర్లు కొట్టటంనికెల్పు కొట్టేయులం ఇంట్లోవున్న చిన్నపిల్లలతో ఆడకోటం వెళ్ళిపోవా ని లేకపోవటం అవీరోగాలు

వాటికీ మందు లిప్పించాడు శేషు ఒకదాయాది మేన గోడలికి సోషల్‌వర్కర్ పని యిప్పించాడు.

మళ్లావస్తా మళ్ళా కలుసుకుందాం" అంటూ వెళ్లింది రమణి.

మరొక మరదలు యిల్లంతా శుభ్రం చేస్తున్నట్టునటిస్తూ వెలుకుతూ నేర్పుగారూపీస్ కొట్టెస్తుండి, అనుపీసతో మాయి నగలు కొంటుందని వాళ్ళమ్మ నవ్వుతూ చెప్పింది.

ఆమరదలుకి ఫెన్సీషాపులో సేల్స్‌గళ్ జాబ్ అందిచాడు శేషు. రోగం నయమై కులుకుతూ వెళ్ళి జాబ్‌లో జాయినైంది. మరదలు.

మరొకబంధువు దామోదరం, పాతికేళ్ళ వెళ్ళినై తన కిరయ్యేనని చెపుతాడు మందకొడిగావుంటాడు పెద్ద ఆశలు లేవు శేషు దామోదరాన్ని మెడికల్ హాల్లో మందులవ్వ అసిస్టెంట్‌గా యిరికించాడు షిప్టింగ్ పద్ధతివున్నాది, ఇరవైనాలుగ్గంటులూ మందులవ్వాలి ఎటు జడ్ వరకు మందులున్నాయి. షాపుమెయిన్ రోడ్డుమీదవున్నది వనిలేనప్పుడు వచ్చిపోయేజనాన్ని వాహనాల్ని చూస్తూ కూచోవచ్చు.

ఇంకోడు దాయాది తమ్ముడు పదిహేడోయేడు నేవీలో చేరతాన. టాడు కొబ్బరిచెట్టువాకి, యెక్కి బొండాలు కోసికింద వడేస్తాడు తాటి చెట్టెక్కి ఆకులు కోసిరాలుస్తాడు. అలుపుయెరగడు పుల్కకడ్డీలాగా వుంటాడు

ఒక నేవల్ ఆఫీసరు, చెకప్ కోసంవచ్చాడు ఆదిశేషు అన్ని పరీక్షలూ చేయించి, ప్రిస్క్రిప్షన్ యిప్పించాడు పని త్వరగా చేసిపెట్టాడని పిజుయివ్వబోయినాడా నేవల్ ఆఫీసర్.

ఆదిశేషు నిరాకరించి నవ్వుతూ అన్నాడు

వీడు మాబంధువే సరి అయినవయస్సు సరిఅయిన తూకం నిండా ఆరడుగులు పెరిగాడు నేను హెల్త్ సర్టిఫికేట్ యిస్తా, వీడికినేవీలో చేరాలని వున్నది కనీసం కళాసిఉద్యోగమన్నా యిప్పిస్తిరా, నానెత్తి మీదినించి ఒక మనిషినిదింపినా దింపినట్టే సాహసించి వాడే ట్రైచేస్తే అన్‌ఫిట్ అని వంపేశారు ఉత్సాహంచచ్చి? యింటికిపోనంటున్నాడు అవమానంట అదివాడిరేగం అదికుదరటం లేదింత వరకూ అనినవ్వాడు.

నేవల్ ఆఫీసరూ వవ్వాడు అదేమంత కుదరని వ్యాధిగాదు అతనిరోగంనేను కుదర్చగలను ఒక సంవత్సరం మాయింటో వుండమనండి జీతముండదు ట్రైనింగిస్తా యేపనిచెప్పినా చేయాలి తిండిపెడతాము సెకండ్‌హాండ్‌దుస్తులు కొనక్కొవచ్చు మరుసటి సంవత్సరం, నేవీలో జాబ్‌లో వుంటాడు. ఐపాౕమిస్ పంపుతారా అంటున్నాడు కుర్చీలో వున్నాడు ఆఫీసర్

ఇప్పుడేవస్తాసార్ అన్నాయినెత్తినెక్కి మూడు నేలలైంది రండి పోదాం అన్నాడెదురుగా నిలబడి

ఆఫీసర్ నవ్వుతూలేచి గుడ్‌బై చెప్పి బయలుదేరాడు పాతరోగం బైటికొచ్చినట్టు తమ్ముడు యేళయమూలేకుండా ఆఫీసర్ని అనుసరిస్తూ వెంటనడిచాడు

వెళ్ళిపోతువన్న తమ్ముడివేపే చూశాడు ఆపిశేష

— (•) —